ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 16-1-1966

వివాహ విద్యనాశాయ

అది చాలా అందమైన భవంతి. మాతన పోకడలతో కళ్ళకి కట్టినట్టు యింపుగా వుంటాయి. ఆ భవంతి ఆస్థితిపరులు కట్టించినట్టు పుట్టుకొచ్చినట్టుగా వుంటాడు యీ మాత్రం యిలు కట్టలేడా అనిపిస్తూ యిలు కట్టలేదూ అనిపిస్తూ ఆ వరిసర ప్రాంతాలలో తీరికలో ప్రజలు భవంతిచుట్టూ పెద్దప్రహరీగోడ. లోపల పెద్ద పుష్పాలవనం రకరకాల పుష్పాలతో కళకళలాడుతోంది ఏ సినిమానిర్మాత దృష్టిలోనూ పడకపోతే పుష్పాలవనం. తోటపని మీరంతరూ ఆ పుష్పాలవనాన్ని పలాలు సినిమాలో ఒక "డ్యూయట్ సాంగ్"లో పరికించే వారు. అయితే యజమానికి ఆ వనమంటే ప్రాణం. రోజుకి మూడుసార్లైనా ఆ వనవిహారం చేయకుండా వుండలేడు. ఆనందరావు.

ఉదయం కనీసం ఏడుగంటలైనా ఆ నిద్రనుంచిలేవని శర్మ ఆరోజు ఆదివారం గనుక ఆలస్యంగా లేచి కాలకృత్యాలన్నీ తీర్చుకుని కార్యక్రమంలో కాఫీని సేవించి పేపరు చదువుతూ కళ్ళకి సుప్రభాతం రేడియో పెట్టి వింటుంటే. యింట్లో గుసగుసలు మొదలయ్యాయి.

"ఏమే! నీ సుపుత్రుడికి జ్ఞానోదయమైందా ఏమిటి బాడీలో అంత మార్పొచ్చినట్టు తేగలిగారే! చిత్రంగా ఆతన్ని చూశాలని వుంది" అభ్యర్థ ఆనందరావుగారు. శార్మ శకుంతలతో ఆమె యిస్తున్న కాఫీ అందుకుంటూ.

"మీరు మరీనండీ! జాడేం కంటి కాదా యిలోళ్ళ మాటలువిని నడుచుకోవటానికి. పిల్లలతండ్రి అంటూ వెళ్ళిపోయింది శకుంతల మితభాషాన్ని అభిలషిస్తూ.

"అక్కయ్యా! ఇవాళ మన అన్నగారు చూశారా? యేంత మారిపోయారో! నిజంగా చేతనుదిద్దుతున్నా. మార్పంటే అలా వుండాలి." అభ్యాడు మైమ్మదిగానే ఆనందరావుగారి ద్వితీయ పుత్రకత్వం శేషు. ఏదో డిటెక్టివ్ నవల చదువుతూ పుస్తకంతో కూడించి తదుపుతూ.

"అవునురా బ్రదర్! నీలో కూడా అలాంటిమార్పు రావాలి పి.యు.సి. చదువుతున్నావు కదా! ఇంకా చిన్నపిల్లా అల్లరిచిల్లరగా తిరక్కూడదురా!" ఎంతో స్వంతంగానూ భావాన్ని ముగించగలిగింది సీరియల్ నవల చదువుతున్న ఆనందరావుగారి కమా కైకమల. ఆమె మెట్రిక్ పరీక్షకి కట్టటం మొదలెట్టి నప్పుడు శేషు అలాంటివత్తరగతి చదువుతున్నాడు. తమ్ముడిపోకలని వారాలలేమో ఒక పంచవర్ష ప్రణాళికను కరించింది విశాల హృదయంలో! ఒక్కగా నొక్క కుమార్తె, అవిడ యిష్టంవచ్చినట్లు అడుకుంది.

ముప్రశాంతం అయిపోయింది.

శర్మ రేడియోదగ్గర్నుంచి లేవాడు.

శర్మ పరిస్థితి యింట్లోవాళ్ళందరికీ విచిత్రంగా వుంది.

"ఏమండీ! ఏమిటి యివాళ విశేషం. ఇంత మారిపోయారుగదా! ఏ మనకేమైనా బాధపడిందా!" భర్త కాళరు తన కాలగాలే బావిద్దామనుకొనే యిర ప్రైయోగ్ శకాబ్దపు భార్య లక్ష్మి. సాక్షాత్తూ లక్ష్మీదేవి అనుకొని ప్రేమ పడుతుంది అత్తగారు ఒంటిమీదనున్న నగలుచూసి. రోజుకి పదికిలోల బరువు మోస్తున్నట్టుంటుందామెకు.

"సినిమాలో కథానాయకి లాగా మాట్లాడక వెళ్ళి ఆతగవర్గీత పుస్తకం తీసుకురా!" అన్నాడు శర్మ చిరు కోపంతో.

ఒక్క అంగలో తెచ్చిచ్చింది లక్ష్మి.

భక్తియోగం (అన్నిటికన్న చిన్న దయినటువంటి భక్తిశ్రద్ధలతో పారాయణం చేయ సాగాడు శర్మ.

"చూశారా! అబ్బాయి ఎంత మారి పోయాడో! భగవద్గీత చదువుతున్నాడండీ!" వంటిట్లోంచి అట్టకాడతోనే వచ్చి వత్తాడి చిత్తిన్నారి శకుంతల.

కదలకా ఏదో అల్లరిలో బాధలు పి ఉన్నట్టుంది ఆనందరావుగారికి.

"ఎంతో కష్టం కలిగితేగాని వాడా పుస్తకంజోలికి పోడు!" అని సరిగారు పేపరులోంచి తమ ముఖారవిందాన్ని బయటకు కాపవస్తుట్టుగా.

"చూశారా అబ్బాయి ఎంత సోరమో! చిన్నపిల్లలని మాటకనవచ్చాడు. అతను పెలుకుపెట్టా ప్రేమ్యుల్లో తలచు కొన్నాడు...అలీలో అతిశయాలు తగవెకెవరూ! చదువుతున్న నవలను పక్కకి పెట్టి కాపుడదను కొన్నాడు శేషు.

"భగవద్గీత చదువుతున్నాడు అన్నయ్య! మాటలలో కథానాయకి కథానాయకుణ్ణి చంపటానికి ప్రయత్నిస్తుంది. మా రచయితకి ఇదివరలాలు. కొత్త ఎత్తుగడ చదివాడు." అప్పుడే పూర్తయిన సీరియల్ పిల్లపిడ్డ కెదురుగా ఆతి సీరియస్‌గా అడికి కమల.

"అబ్బా! అన్నయ్య పుస్తకాలు తలుపు తీసి తిప్పాలే"

"కాదురా! ఇంట్లో ఒక్కగానొక్క ఆడపిల్లకు పేరు పెడ్తాను".

ఇలుచేటుకాస్తమని పూరుకొన్నాడు శేషు

"ఇంకాలికి శర్మ బయటకు ఎదురుకు వెళ్ళాడో యింట్లో అందరికీ తెలిసిపో యింది.

తలుపు చప్పుడయింది.

అందరూ ఆతగా ముఖద్వారం వేపు చూస్తున్నారు.

"అంట్లోకి ఒక్కగానొక్క ఆడపిల్ల కమల వెళ్ళింది తలుపుతీయటాలు లే"

ఆనందరావుగారు మాత్రం పేపరు ప్రపంచంలోనే ఉన్నారు. శకుంతలఅయన ప్రక్కనే నుంచుంది లక్ష్మి తన గది గడప మీద మంచు ది.

మరొక్కసారి తలుపు తప్పుడయింది. కమల ద్వారం తెరిచింది.

శర్మ ఎదురుగా నుంచున్నాడు.

కమలకి ఇదివరకు ఎరుగని విచారమును దిగ్భ్రమిగు ఉన్న గంభీర వదనం.

"ఆయితే తుసారికూడా..."

వాక్యం ముగిస్తే తన అన్నగారి పరిస్థితి ఎలా ఉంటుందో అని ఊయలకొంది కమల.

ఒక్కసారి కమల మొహంలోకి చూసి మైమ్మదిగా లోపలికి ప్రవేశించాడు శర్మ. కమలకి పరిస్థితి అర్థమయింది తనుకూడా లోపలికి వెళ్ళిపోయింది. (సీరియల్ నవలేదేనా! పారంభించటాని కేమో!) శర్మ నాలుగయిదడుగులేశాడో లేదో...

"అన్నయ్యా! బాయా? వంచా?" అంటూ ప్రవేశించాడు శేషు. తలపట్టుకొని వెళ్ళిపోయాడు శర్మ. పరిస్థితి కమలనించి శేషుకూడా అక్కడినుంచి పురోగమించాడు.

"ఏం! బాయవా అలా వున్నావు?" అన్నది శకుంతల.

"అమ్మా!" అని వెళ్ళిపోబోతున్న శర్మ మాటకి ఆశ్చర్యపడి భర్తకోసం తెచ్చిన గ్లాసుడు మంచినీళ్ళు త్రాగేసింది. ఆనందరావుగారు మాత్రం పేపరొదలలేదు.

శర్మ మైమ్మదిగా తన గదిలోకి ప్రవేశించాడు. లక్ష్మి మాత్రం తప్పేమిటి ప్రశ్నించలేదు! కారణం ఆమెకుతెలుసు.

"లక్ష్మి....." కళ్ళనీళ్ళ పర్యంత అయింది శర్మకి.

"ఏమిటండీ! మీరంత దిగాలు పడితే ఎలా! పట్టుబట్టి విజయం సాధించాలి గదా!" ఆతనికి ధైర్యాన్ని బోధించింది లక్ష్మి.

"ఏమి విజయం లక్ష్మి! తప్పటడుగు పడ్డవ్వ ప్రణాళిక ముగిసింది ఇహ నా కొడుకూ నేనూ కలిసి పరితప్త వాసాలేమోనని భయంగా వుంది." శర్మ కంఠం వణకసాగింది.

లక్ష్మి చిన్నగా నవ్వింది

"లక్ష్మి! నేను బి. ఎ. పెయిలవటం అదికూడా ఏడుసార్లు! నీకు హాస్యంగా వుందా" కాంచంకోపం వుందా బాధలో.

"అయితే అయ్యాక్లైతే! మీరే బాధపడ్డారు నెమ్మదిగా" అంటూ వెళ్ళిపోయింది లక్ష్మి.

"అ...." అటూ శర్మఆలోచించాడు

"అబ్బ...ఎంతశాంతి లక్ష్మి" అని మనసులో అనుకోబోతూ బయటికి అనేసి.

"ఛీ ఛీ ఆరవ్వి వివాహంజరక్కపోతే నేను ప్రాణత్యాగాణ్ణి! వర్ధంతులే విన్నారా అప్పుడు. ఇంటికి పెద్ద అని వివాహం చేశారప్పుడు యివ్వుడు ఏమనుకొని ఏం లాభం! తనేదో భారం తగిలినట్టు నిలిచి శేషుకూడా అక్కడినుంచి పురోగమించాడు.

"ఏం! బాయవా అలా వున్నావు?" అన్నది శకుంతల.

ఉయ్యాల్లోవున్న పాపాయి ఏదేవో మాటలంటున్నాడు.

శర్మ మెమ్మదిగా పుయ్యాల దగ్గర కెళ్ళాడు.

కేరింతలు కొడుతున్నాడు పాపాయి చిరునవ్వుతో అవ్వానింజాడు తండ్రిని.

ముఖ దుఃఖాలను పమంగా చూడమని హితోపదేశం చేస్తున్నట్లుంటా చిరునవ్వు శర్మకి.

హిమాలయ సరిహద్దులలో మన సైనికులకు ఆహారం సరఫరా

సైనికులకు ఆహారం సరఫరా చేయడం అనేక వ్యయ ప్రయాసలతో కూడి వున్న విషయం అత్యున్నతశిఖరాలు, అగాధలవంటి లోయలు. అడువు తప్పిన కొండ వాగులతో నిండివున్న మన దీర్ఘమైన హిమాలయ సరిహద్దులో తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న జవాన్లకు ఆహార వస్తువులు అందచేయడం అంత తేలిక విషయం కాదు. సైనిక సేవా దళం, ఈ వస్తువులను నిరంతరం అందచేస్తూనే వుంటుంది. అగ్రగామి ప్రాంతంలో సైనిక సరఫరాల డిపో నిర్వహిస్తున్న పాత్ర ఈ వ్యాసంలో వివరించబడింది.

ఒక సైనికపరిశీలకుడు

సుపోషకాహారం సరఫరా చేస్తారు. కేంద్రం నేరుగా కొనుగోలుచేసిన సరుకులుగానీ, కంట్రాక్టర్లద్వారా కొనుగోలు చేసిన సరుకులుగానీ, నిర్ణీత ప్రమాణాల కనుగుణంగా వున్నదీ లేనిదీ ఆ కేంద్ర అధికారి జాగ్రత్తగా పరీక్షిస్తారు. ఈ ప్రాంతం అతిదుర్గమంకావడం మంచుతో నిండివుండడంవల్ల, ఎక్కడో ఒకచోట భూమి బ్రద్దలై ఆ పెట్టెలు రోడ్డుమీద పడితే, రాళ్ళబోకలు ఆగిపోక తప్పదు. ఆ సంఘటనలు తమ కెంతో ప్రయాస కలిగిస్తాయని ఆయన అన్నారు. కొంత దూరం వరకూ ట్రక్కులలో సరుకులు తీసుకు వెడతారనీ, ఆ పైన ట్రక్కులు వెళ్ళలానికి వీలులేనందున, మనుష్యులు గాని, కంచర గాడిదలు గాని జాలిని చేరవేయవలసి వుంటుందని కూడ ఆయన అన్నారు. ఆ ప్రాంతాలలో పని చేసే సైనిక ట్రక్కుల డ్రైవర్లు విశ్రాంతి లేకుండా, వెలవులు లేకుండా రోజులతరబడి, వెలల తరబడి పని చేస్తారనీ, భారీ పాత్రతరు ప్రశంసనీయమైనదని కూడ ఆ కేంద్ర అధికారి తెలియచేశారు. అక్కడ మోటారు శకటాలను నడపటం బహు కష్టం. రోడ్ల మీద వర్షం పడితే రోడ్డు జారుతూ వుంటుంది. భూమి పగలడం కూడ తరచుగా జరుగుతూ వుంటుంది. భూమి వున్నట్టుండి పగిలితే, రోడ్లన్నీ బంద్ అవుతాయి. కాని ఢిల్లీలోని రోడ్డు ప్రమాణాల కంటె యిక్కడ ప్రమాణాల సంఖ్య తక్కువ. ఒక సైనిక శకట దళాన్ని యిక్కడికి పంపారు. అప్పటికి అదళంతాలూకు డ్రైవర్లుకొన్ని వేల మైళ్లు ప్రయాణం చేసి వుంటారు. అప్పటికి ఒక్క ప్రమాదం కూడ జరగ లేదు అని ఎంతో గర్వంతో ఆయన చెప్పారు.

1966లో "అభ్యుదయ హైదరాబాద్" అనే విషయంపై పెల్ల

1966లో "అభ్యుదయ హైదరాబాద్" అనే విషయంపై పెల్ల కొకటి చొప్పున ఎనిమిది చెలలు సెమినార్లు జరిపి రాజధాని నగరం వివిధ రంగాలలో పురోగమించడానికి అవసరమైన సూచనలు చేయుటకు కార్యక్రమం నిర్మయించుటకు సమావేశాలు ఏర్పాటు చేయడం ముదావహం. ఈ సెమినార్లు హైదరాబాద్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ పరిపాలన శాఖ, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్, ఎసియా పారిశ్రామిక సంస్థ, ఉస్మానియా విశ్వవిద్యాలయం మొదలయిన సంస్థల పరస్పర సహకారంతో ఏర్పాటు చేయబడుతున్నాయి. ఈ సెమినార్ ప్రారంభం గతవారం ప్లానింగ్ శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. గుప్త అధ్యక్షతన జరిగింది. హైదరాబాద్ కార్పొరేషన్ మేయరు శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

గత దశాబ్దంలో దేశంలో వివిధ నగరాలతోపాటు హైదరాబాదు కూడ అతివేగతతో పెరుగుతోంది. నగర విస్తీర్ణంతోపాటు జనాభా పెరుగుతోంది. గత నగరం ప్రజాసౌకర్యాలఏర్పాటు. ప్రజల వివిధ అవసరాలు, యీ పెరుగుదలతో తలమునకలు పోవడమేకాక చాలా వెనుకబడిఉన్న విషయం మనకు తెలిసినదే. దానివల్ల రాష్ట్ర ముఖ్య పట్టణంలో పౌరులకు ఉండవలసిన సౌకర్యాలు, సదుపాయాలు హైదరాబాదు పౌరులకు లభించటంలేదు. నివసించడానికి ఇండ్ల సౌకర్యం, మంచినీటి సౌకర్యం, రోడ్లు రవాణాసౌకర్యాలు, పారిశుద్ధ్యఏర్పాట్ల విషయంలో హైదరాబాదు ఇతర నగరాలకు వెనుకబడిపోవడం సంభవించింది.

ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్య పట్టణంగా ఏర్పడకముందు హైదరాబాద్‌లో యీ విషయాలలో ఎక్కువ సౌకర్యాలు, సదుపాయాలు ఉండేవని నగరంలో చిరకాలంగా నివసిస్తున్న పౌరులు కొంత మంది అభిప్రాయం నిజమైనదనీ అంగీకరింపక తప్పడంలేదు. ఐతే ఆ అంగీకారం నగరాన్ని యీ విషయాలన్నిటిలో అభివృద్ధికి ముందంజ వేసేందుకు పెచ్చు కికగా, ప్రోత్సాహంగా గమనించినట్ట యితే అది తప్పులేదనీ పౌరులందరినీ సంతోషించవచ్చు.

నగరంలో పారశీలితం సౌకర్యవంతం కావాలంటే ప్రజల ముఖ్యావసరాలైన గృహవసతి పారిశుద్ధ్యం నీటి వసతి రోడ్లు. వీటి అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించవలసి ఉంది ఈ సదుపాయాలను సమకూర్చడంలో పురపాలక సంఘం యొక్క పాత్ర ప్రధానమయినదిగా ఉండాలి పురపాలకసంఘం వాటిని ఏర్పాటు చేయటలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖలు. సంస్థల (రోడ్డు రవాణా సంస్థ మొదలైనవి) పూర్తి సహకారం లభించడం అవసరం. అంతకంటె కూడ నగర ప్రజల సహకారం, సౌకర్యాల ఏర్పాటులో కావలసిన నిధుల సేకరణలో భారీ తోడ్పాటు, ఎక్కువ అవసరం. నగరపారిశుద్ధ్యాన్ని కాపుచేయడంలో ప్రజా సహకారం ముఖ్యంగా అవసరం.

నగర మొత్తం అభివృద్ధి. క్రొత్త వీటల ఏర్పాటు, నిర్మాణం, వాటిలో నివసించే ప్రజలకు వివిధ సౌకర్యాల ఏర్పాట్లు-ఇవన్నీ ఒక ప్రణాళిక ననుసరించి ఏర్పాటు చేయబడ వలసి ఉంది. "నగర ప్రణాళిక" ఒకటి జిల్లావరలో టౌన్ ప్లానింగ్ శాఖ తయారు చేసిన్నా, దానిలోని పథకాలను అతిగమించి నగరంలో జనాభా పెరుగుతోంది. నగరం చుట్టుపట్ల కొన్ని భారీ పరిశ్రమలు యీ మధ్య ఏర్పాటు చేయబడడం దీనికి ఒక కారణం. ఈ పరిశ్రమల ఏర్పాటు వలన చుట్టుప్రక్కల గ్రామప్రాంతాల నుండి ఉద్యోగాల కొరకు, మనిషిపాటుకొరకు నగరానికి ప్రజలు రావడం పెరిగి భారత హైదరాబాదు రాష్ట్రం ముఖ్యపట్టణం కావడంతో ప్రభుత్వ సిబ్బంది పెరిగి, ప్రభుత్వ శాఖలలో పనిచేసే జనం నగరంలో స్థానికం ఏర్పరచుకోవలసి రావడం, నిరంతరం ఇతర జిల్లాల మండి అనేకమందులకు నగరంవచ్చేజనం మూడవ కారణం.

ఈ కారణాలు మనకు తెలిసినప్పటికి వాటిని పురస్కరించుకుని నగరంలో సౌకర్యాలు, సదుపాయాలు జనాభా హెచ్చుదలకు సమాంతరంగా ఏర్పాటు చేయడానికి తగు భారీ ప్రయత్నం ఇంతవరకు జరగలేదు. దానివల్ల నగరంలో మురికివాడల పెరుగుదల, ఇండ్ల కొరత, వివిధ జీవితావసరాలపై ఖర్చు పెరుగుదల మొదలయిన దుష్ఫలితాలు సంక్రమించాయి. వీటి ప్రభావం సామాన్య ప్రజల జీవితరంగంలో ప్రతిఫలించడం జరుగుతోంది

ఇప్పుడు "అభ్యుదయ హైదరాబాదు" శీర్షిక క్రింది నిర్వహింప దలచుకొన్న సెమినార్లలో ఈ విషయాలన్నీ క్షుణ్ణంగా చర్చించి తగు సిఫార్సులు చేయబడతాయని వాటిని రాష్ట్రప్రభుత్వం, కార్పొరేషన్, ఇతర సంస్థలు పథకాలుగా రూపొందించి ఆచరణలో పెట్టేందుకు గట్టి ప్రయత్నం చేస్తాయని ఆశించవలసి ఉంది. పథకాలను తయారు చేయడం సులభమే కాని వాటినిర్వహణకు అవసరమయిన ఆర్థిక వనరులను ఏర్పాటు చేసుకోవడం, కష్టసాధ్యమయిన విషయం. ఈ సమస్యా పరిష్కారానికి అవరణ యోగ్యమయిన మార్గం ముందు అరగలోయే సెమినార్లలో మాలించబడితే వాటికయ్యే ఖర్చు వాటి ఏర్పాటుకు వచ్చే శ్రమవలికానికి వచ్చినట్లే భావించవచ్చు.

* * *

1966-67 లో సుమారు మూడు కోట్ల రూపాయల ఆదాయంతో దానికి సరిసమానమయిన ఖర్చుతో క్రొత్త పన్నులు కాని, ఉన్నపన్నులను హెచ్చు చేయడంకాని అవసరంలేని పద్ధతిలో హైదరాబాదు కార్పొరేషన్ బడ్జెటును స్థాయీ సంఘం రూపొందించింది. ఈ బడ్జెటు కార్పొరేషన్ ఆమోదం పొంద వలసి ఉంది. పొందుతుందనే ఆశించవచ్చు. ఇది పౌరులకు కొంత ఆహ్లాదకరమైన విషయమని అంగీకరింపాలి. వచ్చే సంవత్సరము సాధారణ ఎన్నికలు జరిగే సంవత్సరం. ఆ సందర్భంలో అధికార పక్షమయిన కాంగ్రెసు పార్టీ క్రొత్త పన్నులు విధించి పౌరులలో అసంతృప్తి రేకెత్తించడానికి పూనుకొనక పోవడం సహజం.

హైదరాబాదు కార్పొరేషన్ పరిస్థితులో జనాభాకు ఎక్కువ అసంతృప్తి కలిగించేది నగర పారిశుద్ధ్య రంగంలో లోపాలు. ఈ పరిస్థితులు కాపుపడేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అట్టి చర్యల నిర్వహణకు అవసరమయిన అదనపు ఖర్చు కార్పొరేషన్ బడ్జెటులో కేటాయించవలసి ఉంది. పారిశుద్ధ్య కార్యక్రమాలకు వచ్చే సంవత్సరం రు.8.87లక్షల ఖర్చుకు స్థాయీ సంఘం ఆమోదించింది. పారిశుద్ధ్య శాఖలో సిబ్బందిని ఎక్కువ చేసేందుకు కేటాయింపు తోడ్పడవచ్చు. కాని సిబ్బందిని హెచ్చు చేయడంతో బాటు వారి పనిని పటిష్టం చేయడం కూడా ముఖ్యవిషయం. మురికి నీటి పథకాన్ని విస్తృతంచేయడానికి, కొత్త రోడ్ల నిర్మాణానికి, ఉన్నరోడ్లను మంచి స్థితిలో ఉంచే దుకు మొదలయిన కార్యక్రమాలకు మొత్తం అరవయిరెండు లక్షల రూపాయలు ఖర్చుపెట్టేందుకు నిర్ణయించ బడింది. వీటిని కట్టుదిట్టంగా నిర్వహించినట్లయితే అదికూడ పురపాలక శుద్ధం జాగుపడడానికి తోడ్పడుతుంది. పట్టణంలో పార్కుల ఏర్పాటుకు, రోడ్లు వెడల్పు చేయుటకు, కమ్యూనిటీ హాలు నిర్మాణానికి, క్రొత్త బజారుల నిర్మాణానికి అదనపు కేటాయింపులు చేయుటకు పాయిఖానాసంఘం నిధాన్ని చేపడితే.

క్రొత్త పన్నులు విధించు అవసరం లేకుండా ముఖ్యంగా అల్పపన్ను హెచ్చు చేయడం అవసరం లేకుండా కార్పొరేషన్ బడ్జెటును రూపొందించడం సంతోషించ వలసిన విషయమే. స్థాయీ సంఘం అభిప్రాయ పడినట్లు గత సంవత్సరము విధించబడిన హెచ్చు రేట్ల ప్రభావంతో ఆస్తిపన్ను పూర్తి గ వసూలు చేయబడిన అవన్నుండి వచ్చే ఆదాయం అంచనాకన్న ఎక్కువ ఆదాయము వచ్చే అవకాశం ఉంది. అయితే పన్నులు వసూలు చేసే సిబ్బందిని, వసూలు పద్ధతులను పటిష్టం చేయడం కార్పొరేషన్ ప్రథమ కార్యత.

అటుపైన ఏ సంవత్సరం బడ్జెటులో చేర్చబడిన అభివృద్ధి కార్యక్రమాలు ఆ సంవత్సర అంతానికే పూర్తి యేటట్లు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించవలసి ఉంది. 1965-66లో అరగవలసిన పదిలక్షల రూపాయల విలువగల పనులు వచ్చే సంవత్సరం చేయవలసి రావడం శోచనీయం. కార్పొరేషన్ సిబ్బంది సమర్థతకు అది నిదర్శనం కాజాలదు.

* * *

ఆంధ్రప్రదేశ్‌లో జనవరి మొదటి నుంచి అదనంగా విధింపబడిన విద్యుచ్ఛక్తి శోకవలన ఏర్పడిన దుస్థితి ప్రమాణం, దానివల్ల ఏర్పడే నష్టం అనుకున్న దాని కన్నా హెచ్చుగా ఉండే పరిస్థితి ఏర్పడుతోంది. పరిశ్రమాభివృద్ధిలో వెనుకబడి ఉన్న యీ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత మరింతగా దానికి అడ్డుతగిలేదిగా పరిణమించవచ్చు. ఇప్పుడు ఏర్పడిఉన్న పరిశ్రమలు యీ కోతవలన ఉత్పత్తిని కుదించవలసి వస్తోందని పరిశ్రమలయజమానులు భయపడుతున్నారు.

దేశం అంతటా "ఉత్పత్తి సంవత్సరం" గా పరిగణింపబడి, అన్ని రంగాలలోను ఉత్పత్తి హెచ్చుచేసే కృషికి అందరూ పూనుకోవలసి ఉంగాగా. అనేక రాష్ట్రాలలో వర్షాభావంవల్ల ఉత్పత్తికి మూలస్తంభమయిన విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడింది. క్లిష్టమయిన విదేశ మారకసమస్య, ఒక ప్రక్కనుంచి పరిశ్రమాభివృద్ధికి తీవ్ర ఆటంకంగా పరిణమిస్తే

(మిగతా 6వ పేజీలో)

సి. వి. హెచ్. రావు

లెఫ్టినెంట్ కర్నల్ ఎ. బి. తారాపోర్ జీవితకథ

భారత, పాకిస్తాన్‌ల మధ్య యిటీవల జరిగిన సాయుధ పోరాట సమయంలో కొన్ని భయంకరమైన టాంకు యుద్ధాలు జరిగాయి. అవి రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జరిగిన యుద్ధాలను జ్ఞప్తికి తెస్తున్నాయి.

ఆకాశాన్నంటే సాహసాల పరిధిగా లభించిన అతి క్లిష్టమైన బహుమతి పరమవీరచక్ర ఒకటి సాయుధ శకటి దళానికి లభించింది తొలిసారి.

1965 సెప్టెంబరు రెండవవారంలో, పశ్చిమ పాకిస్తాన్‌లోని సియాల్‌కోట్ రంగంలో, భారత సాయుధ దళాలు శత్రువుపైనుంచి ముందుకు వెళ్ళినవి. శీలకస్థానంలోవున్న పిరోరా అనే చిన్న పట్టణాన్ని వశపరుచుకునే భారత్ సాయుధ శకట దళానికితెలిసిన ఒక యూనిటుకు అప్పగించబడింది. ఆధునిక టాంకులుగల యీ దళం కాలూకు నాయకుడు లెఫ్టినెంట్ కర్నల్ ఎ. బి. తారాపోర్ అనేక ఇబ్బందులను అవరోధాలను ఎదుర్కొంటూ, పాకిస్తానీ టాంకులను తుత్తు నియలుచేసి, శత్రు ప్రతిఘటనలన్నింటినీ అధిగమించి ముందుకు సాగిపోయారు. ఆయన అపోరాటంలో అమరుడుకాగా ఆయనకు పరమవీరచక్ర మరణానంతరం ప్రదానం చేయబడింది.

పిల్లోరా మీద అంతిమదాడిగాను, పిల్లోరా, జావేంద్రాలమధ్య ప్రాంతాన్ని ఆక్రమించుకోవడానికి లెఫ్టినెంట్ కర్నల్ తారాపోర్, ఆయనదళం ముందుకు సాగుతున్నది. శత్రుసైనికులు వీరి రాకను కనిపెట్టి, ఫిరంగి మోతను చి ఎదురుదాడి ప్రారంభించారు. లెఫ్టినెంట్ కర్నల్ తారాపోర్, శత్రువాదిని లక్ష్యపెట్టక, పిల్లోరాను ముట్టించాడు. ఉభయసైన్యాల మధ్య సాగిన పోరాటంలో, ఆయనకు పిరంగి దెబ్బతగిలింది. వెంటనే ఆయన్ను ఆస్పత్రికి తీసుకువెళ్ళమని సలహా ఇచ్చారు. ఆయన నిరాకరించారు. ఆయనమాంకు పైన శత్రువులు అనేకసార్లు కాల్పులు జరిపారు. శత్రువు తుపాకి కాల్పులు జరపగా, తారాపోర్ అతిధైర్య సాహసాలతో, త్రిప్పికొట్టగా శత్రువులతుపాకి ముక్కలైంది. అప్పుడుపనిచేయడంమాని

(మిగతా 4వ పేజీలో)

INDIA'S QUALITY PRODUCTS

USHA Sewing Machines and Fans are the first choice amongst discriminating buyers all over the world. Both these USHA products combine the best in design, performance and dependability. USHA service after sales is excellent.

USHA SEWING MACHINES AND FANS GO THE WORLD OVER

JAY ENGINEERING WORKS LTD., CALCUTTA (INDIA)

ఇండియాకు సోల్ సెల్లింగ్ ఎజెంటు

మెసర్స్ : ఉషా సేల్స్ ప్రైవేట్ లి., కలకత్తా

డివిజనల్ ఆఫీసు : సికింద్రాబాదు. ఫోన్ : 74678

తెలంగాణాకు సోల్ ఎజెంటు :

నాథూలాల్ జి

నల్లకుంట. హైదరాబాద్
ఫోను : 85118
నిజామ్‌సాహి రోడ్
రిజిస్ట్రార్స్ ఆఫీసు ఎదుట

రోడ్. సికిందరాబాద్
ఫోను : 72416
చిక్కడపల్లి, గుల్ షాన్ హోటల్
సమీపాన, హైదరాబాద్

మెయిన్ రోడ్. వరంగల్

పోలీస్ బంప్ వద్ద మెదక్

కరీంనగర్ ఖమ్మం

తెలంగాణ యంతట డీలర్సు కలరు

(A.A.)